## 49- మితిమీరిన నవ్వు నివారించబడింది

عن أبی هريرة ﵁ قال: قال رسول الله ﷺ: **لا تكثروا الضحك فإن كثرة الضحك تميت القلب**

**"మితిమీరి నవ్వకండి. మితిమీరిన నవ్వు హృదయాన్ని చంపుతుంది"** అని ప్రవక్త ﷺ హెచ్చరించినట్లు అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (అహ్మద్).

عن عائشة رضي الله عنها قالت: **ما رأيت النبي ﷺ مستجمعا ضاحكا حتى أرى منه لهواته، إنما كان يتبسم**

'ప్రవక్త ﷺ కొండనాలుక అగుపడే విధంగా విరగబడి నవ్వింది నేనెప్పుడూ

చూడలేదు. ఆయన చిరునవ్వు నవ్వేవారు' అని ఆయిష రజియల్లాహు అన్హా తెలిపారు. (బుఖారి).

عن أبى ذر ﷺ قال: قال رسول اللهﷺ: **تبسمك في وجه أخيك لك صدقة، وأمرك بالمعروف ونهيك عن المنكر صدقة، وإرشادك الرجل فى أرض الضلال لك صدقة، وبصرك للرجل الرديءِ البَصَرِ لك صدقة، وإماطتك الحجر والشوكة والعظم عن الطريق لك صدقة، وإفراغك من دلوك في دلو أخيك لك صدقة**

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని, అబూ జర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ముస్లిం సోదరుణ్ణి చిరునవ్వు నవ్వుతూ కలుసుకోవడంలో నీకు ఒక పుణ్యం. మంచిని ఆదేశించి చెడును నివారించుటలో నీకు ఒక పుణ్యం. దారి తప్పినవారికి నీవు దారి చూపుడం కూడా నీకు పుణ్యం. తక్కువ చూపుగల వ్యక్తికి (దారిలో తనకు అవసరమున్నదాన్ని) చూపుట నీకు పుణ్యం. దారి నుండి ముళ్ళు, రాయి, బొక్కను పక్కకు చేయుట నీకు పుణ్యం. నీ సోదరునికి ఒక బొక్కెన నీళ్ళు తీసి ఇచ్చుట కూడా నీకు పుణ్యం"**. (తిర్మిజిః 1956).

## విశేషాలుః

1- మితిమీరి నవ్వుట నివారించబడింది.

2- అది హృదయాన్ని నాశనం చేస్తుంది.

3- అది ప్రవక్త పద్ధతి కాదు.